# బొద్దున వెంకటేశ్వర్లకు సన్మానం



అఖిల భారత తపాల గ్రామీణ ఉద్యోగుల సంఘం జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికైన బొద్దున వెంకటేశ్వర్లను సన్మానిస్తున్న వరంగల్ వాయిస్ పత్రిక ఎడిటర్ గడ్డం కేశవ మూర్తి, కర్రా యాదవరెడ్డి, తిరునగరి నరేందర్, బొమ్మ శ్రీనివాస్, కుర్సపల్లి రవీందర్, సామల సూర్యప్రకాశ్, గోలి రవి


# వరంగల్ వాయిస్

www.warangalvoice.net

Evening Daily

వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 225 సోమవారం | 11 మార్చి 2024 | పేజీలు : 08 | వెల రూ. 5


# మేయర్ చేరిక ఉన్నట్టా.. లేనట్టా..!

- కాంగ్రెస్‌లోకి వెళ్లేందుకు ముమ్మర ప్రయత్నాలు..
- చేర్చుకోవద్దంటున్న కార్పొరేటర్లు, కాంగ్రెస్ నేతలు..
- ఏ ఎండకు ఆ గొడుగు పడుతున్న మేయర్
- అభివృద్ధి కోసం సీఎంను కలిశానంటున్న సుధారాణి
- నగర ప్రయోజనాల కోసమేనని కవరింగ్
- లోపల మాత్రం ఆస్తులు, పదవి కాపాడుకునేలా వ్యూహం
- స్వార్థం కోసం ఎంతకైనా దిగజారుతారని విమర్శలు





వివరాలు 2లో..

వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పదవి, ఆస్తుల కోసం ఎంతైనా దిగజారిపోతారని బీఆర్ఎస్ శ్రేణులు భగ్గుమంటున్నారు. ఆమె ఏ ఎండకా గొడుగు పడతారని సొంత పార్టీ నేతలే దుమ్మెత్తి పోస్తున్నారు. అయితే, ఆమె ఇటీవల కాంగ్రెస్‌లో చేరేందుకు వ్యూహాత్మకంగా పావులు కదిపింది. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ద్వారా సీఎం రేవంత్ రెడ్డిని కలిసింది. ఈ విషయంలో సొంత పార్టీ నేతలు ఆమెపై గుర్రుగా ఉన్నారు. దీంతో అభివృద్ధి కోసం ముఖ్యమంత్రిని కలిశానని ఆమె కవరింగ్ ఇచ్చారు. దీనికితోడు సుధారాణి కాంగ్రెస్ లో చేరిక విషయమై ఆ పార్టీలో ఓ వర్గం అడ్డుకున్నది. ఆమె పార్టీలో చేరడం వల్ల లాభం కంటే నష్టమే అధికంగా ఉంటుందని వారు పేర్కొన్నారు. బీఆర్ఎస్‌ను ఎలా భ్రష్టు పట్టించిందో కాంగ్రెస్ పెద్దలకు వివరించారు. దీంతో ఆమె ప్రస్తుతం సైలెంట్ అయ్యింది. ఇంతకి ఆమె కాంగ్రెస్‌లో చేరుతారా..? లేదా అనేది చర్చానీయాంశంగా మారింది.

- వరంగల్ వాయిస్, ప్రధాన ప్రతినిధి



8లో

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే రాష్ట్రంలో అభివృద్ధి

అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి సీతక్క

## లారీ ఆటో ఢీ

### పలువురికి గాయాలు

108లో హాస్పిటల్‌కు తరలింపు







8లో..



2లో

## పోలీసుల వైఖరిపై జర్నలిస్టుల నిరసన

డీసీపీ బారిపై చర్యలు తీసుకోవాలని ఆందోళన

సీపీకి వినతిపత్రం అందజేసిన జర్నలిస్టు సంఘాలు



2లో

## మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పక్కాగా అమలు చేయాలి

కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

# మేయర్ చేరిక ఉన్నట్టా.. లేనట్టా..!


వరంగల్ వాయిస్, ఫైల్ ఫోటో..

- కాంగ్రెస్‌లోకి వెళ్లేందుకు ముమ్మర ప్రయత్నాలు..
- చేర్చుకోవద్దంటున్న కార్పొరేటర్లు, కాంగ్రెస్ నేతలు..
- ఏ ఎండకు ఆ గొడుగు పడుతున్న మేయర్
- అభివృద్ధి కోసం సీఎంను కలిశానంటున్న సుధారాణి
- నగర ప్రయోజనాల కోసమేనని కవరింగ్
- లోపల మాత్రం ఆస్తులు, పదవి కాపాడుకునేలా వ్యూహం
- స్వార్థం కోసం ఎంతకైనా దిగజారుతారని విమర్శలు

**వరంగల్ వాయిస్, ప్రధాన ప్రతినిధి :** వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పదవి, ఆస్తుల కోసం ఎంతైనా దిగజారిపోతారని బీఆర్ఎస్ శ్రేణులు భగ్గుమంటున్నారు. ఆమె ఏ ఎండకా గొడుగు పడతారని సొంత పార్టీ నేతలే దుమ్మెత్తి పోస్తున్నారు. అయితే, ఆమె ఇటీవల కాంగ్రెస్ లో చేరేందుకు వ్యూహాత్మకంగా పావులు కదిపింది. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ద్వారా సీఎం రేవంత్ రెడ్డిని కలిసింది. ఈ విషయంలో సొంత పార్టీ నేతలు ఆమెపై గుర్రుగా ఉన్నారు. దీంతో అభివృద్ధి కోసం ముఖ్యమంత్రిని కలిశానని ఆమె కవరింగ్ ఇచ్చారు. దీనికితోడు సుధారాణి కాంగ్రెస్‌లో చేరిక విషయమై ఆ పార్టీలో ఓ వర్గం అడ్డుకున్నది. ఆమె పార్టీలో చేరడం వల్ల లాభం కంటే నష్టమే అధికంగా ఉంటుందని వారు పేర్కొన్నారు. బీఆర్ఎస్ ను ఎలా భ్రష్టు పట్టించిందో కాంగ్రెస్ పెద్దలకు వివరించారు. దీంతో ఆమె ప్రస్తుతం సైలెంట్ అయ్యింది. ఇంతకి ఆమె కాంగ్రెస్ లో చేరుతారా..? లేదా అనేది చర్చానీయాంశంగా మారింది.

– బీఆర్ ఎస్ భ్రష్టు పట్టించిన మేయర్ సుధారాణి..

వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి గడిచిన రెండున్నరేళ్లలో నగర అభివృద్ధికి చేసింది శూన్యమని సొంత పార్టీ కార్పొరేటర్లే బహిరంగంగా విమర్శిస్తున్నారు. కొంత కాలంగా పలువురు కార్పొరేటర్లు ఆమె తీరుపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ఆమెపై మాజీ ఎమ్మెల్యేలు అందరూ అస్మమతి రాగం వినిపిస్తున్నారు. ఈ క్రమంలో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆధ్వర్యంలో పలువురు కార్పొరేటర్లు గుండా సుధారాణిపై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు సిద్ధమయ్యారు. తూర్పు నియోజవర్గంలోని మరికొంత మంది కార్పొరేటర్లు సుధారాణి వ్యహార శైలిపై బీఆర్ఎస్ అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లారు. ఆమె పార్టీని భ్రష్టు పట్టిస్తున్నారని, కార్పొరేటర్ల అంటే ఆమె చులకనభావం ఉందని, నిధుల కేటాయింపులోనూ వివక్ష చూపుతుందని భగ్గుమంటున్నారు. అవకాశవాద రాజీయాలు చేసే మేయర్ ను పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని పార్టీ అధిష్ఠానాన్ని డిమాండ్ చేసినట్లు తెలిసింది.

### చకోర పక్షిలా పడిగాపులు..

మేయర్ సుధారాణిపై సర్వత్రా వ్యతిరేకత వ్యక్తం కావడంతో అప్రమత్తమైన ఆమె సీఎం రేవంత్ రెడ్డి అపాయింట్ మెంట్ కోసం చకోర పక్షిలా ఎదురుచూస్తుంది. అటో ఇటో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డిని కలిసింది. తన మనస్సులోని మాట వారికి చెప్పడంతో వారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్దకు తీసుకెళ్లారు. ఇంత వరకు బాగానే ఉన్నా.. ఆమె ఫీడ్ బ్యాక్ సరిగా లేకపోవడం.. జిల్లాకు చెందిన రాష్ట్ర మంత్రి కొండా సురేఖ– మురళీధర్ రావు దంపతులు అడ్డుకోవడంతో ఆమె కాంగ్రెస్ లో చేరికకు బ్రేక్ పడింది. అయినా ఆమె కాంగ్రెస్ లో చేరేందుకు ఎక్కే గడప.. దిగే గడప అన్నట్లు మంత్రుల ఇంటి చుట్టూ తిరుగుతున్నదని తెలుస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి మోక్షం కోసం ఎదురు చూస్తున్నది.

### స్వార్థమే సుధారాణి నైజం..

వరంగల్ నగర ప్రయోజనాల పేరు చెప్పి సొంత వ్యవహారాలు చక్కదిద్దుకోవడంలో సుధారాణి నేర్పరి. మరోసారి అదేబాట ఎంచుకున్నది. కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుని తద్వారా తన సొంత పనులు చక్కబెట్టుకోవడంతో పాటు పదవి కాపాడుకునేందుకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నది. కానీ, ఆమె అవినీతి, అక్రమాల నుంచి తనను తాను రక్షించుకునేందుకు కాంగ్రెస్ పెద్దల మోక్షం కోసం సాగిలపడుతుందని బీఆర్ఎస్ నాయకులు విమర్శిస్తున్నారు.. అంతేకాదు, కాంగ్రెస్ ను తిట్టిపోసిన మేయర్.. అన్ని మరిచి హస్తంతో జతకట్టడంపై సొంత పార్టీ నేతలే భగ్గుమంటున్నారు. ఆమె కాంగ్రెస్ లో చేర్చుకోవద్దని మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డిని ఇరు పార్టీల నేతలు వేడుకుంటున్నారు. అంతేకాదు, ఆమెను బీఆర్ఎస్ నుంచి బహిష్కరించాలని సొంత పార్టీ నేతలు అధిష్ఠానానికి ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో సుధారాణి పరిస్థతి రెంటికి చెడ్డ రేవడిలా మారింది.

### పార్టీకి అండగా ఉండాల్సింది పోయి...

గడిచిన కార్పొరేషన్ ఎన్నికల్లో మెజార్టీ స్థానాల్లో బీఆర్ఎస్ గెలిచి మేయర్ పీఠాన్ని కైవసం చేసుకున్నది. బీఆర్ ఎస్ అధిష్ఠానం గుండు సుధారాణికి మేయర్ గా అవకాశం కల్పించింది. అయితే, అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికారం కోల్పోయింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. పార్టీ ఆమెకు గుర్తింపు ఇచ్చి మేయర్ ను చేసింది. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అండగా ఉండి కార్యకర్తలకు భరోసా కల్పించాలి. కానీ, సుధారాణి అందుకు భిన్నంగా వ్యవహరిస్తుంది. స్వార్థప్రయోజనాల కోసం పార్టీ మారే ప్రయత్నం చేయడం ఎంత వరకు కరెక్ట్ అని రాజకీయ విశ్లేషకులు ప్రశ్నిస్తున్నారు.

### అనుకున్నది ఒక్కటి.. అయినది ఒక్కటి..

మేయర్ పై అంతప్తి తో కార్పొరేటర్లు రగిలిపోతున్నారు. అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. ఈ క్రమంలో పలువురు కార్పొరేటర్లు మేయర్ తీరు నచ్చక కాంగ్రెస్ లో చేరారు. ఆమెను మేయర్ పీఠం నుంచి దింపేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారు. ఇది గమనించిన మేయర్ సుధారాణి సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డిని కలిసింది. తానే కాంగ్రెస్ లో చేరితే అవిశ్వాస గండం నుంచి గట్టెక్కించవచ్చని భావించింది. కానీ, తానొకటి తలిస్తే దైవమొక్కటి తలిచినట్లుగా అంతా ఉల్టా అయ్యింది. ఇటీవల కొండా దంపతుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో చేరిన కార్పొరేటర్లు మేయర్ చేరికకు అభ్యంతరం చెప్పారు. ఆమె విధానం నచ్చకనే కాంగ్రెస్ లో చేరామని, ఆమె కాంగ్రెస్ లోకి వస్తే మేము పార్టీకి దూరం కావాల్సి వస్తుందని హెచ్చరించారు. దీంతో మేయర్ చేరికకు ప్రస్తుతం బ్రేక్ పడింది. దీంతో మేయర్ వ్యూహం తలకిందులు కావడంతో ఆమె ఎటూ తేల్చుకోలేకపోతున్నది.

## మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పక్కాగా అమలు చేయాలి

**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** ఐడీఓసీలోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధ్యక్షతన సోమవారం రానున్న పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో తీసుకోవలసిన చర్యలు ఎన్నికల విభాగాల, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, ఆదాయ, ఖర్చుల వివరాలు, సిట్టింగ్స్, ఫ్లయింగ్ స్క్వాడ్స్, మీడియా మానిటరింగ్ సర్టిఫికేషన్ కమిటీ, తదితర విభాగాలు భారత ఎన్నికల సంఘం సూచించిన ఆదేశాల మేరకు పక్కాగా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ను జిల్లాలో అమలు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సీసీ కెమెరాలు డొమెస్టిక్, వైలెన్స్, వివిధ రాజకీయ పార్టీల ప్రకటనల ముందస్తు అనుమతులు, బహిరంగ సభలు, సమావేశాలు, ఎన్నికలకు సంబంధించిన ప్రతి పనిని ఎలాంటి ఆలస్యం లేకుండా స్పష్టమైన సమాచారం నివేదికలు రోజువారీగా సమర్పించాలని ఆయన అన్నారు. రోజువారీ ఖర్చుల నివేదిక వివరాలు ఎక్స్పెండిచర్ అధికారులు పక్కాగా రికార్డ్స్ ని నిర్వహించి నివేదికను సమర్పించాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టోప్పో, డేవిడ్, డిప్యూటీ సీఈఓ నర్మదా, సురేష్ డీసీఓ, ఎలక్షన్ సూపరిండెంట్, ఈడీఎం, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల వైఖరిపై జర్నలిస్టుల నిరసన

**వరంగల్ వాయిస్, వరంగల్ :** జర్నలిస్టులపై దురుసుగా ప్రవర్తించిన వరంగల్ సెంట్రల్ జోన్ డీసీపీ బారిపై చర్యలు తీసుకోవాలని వరంగల్ నగర జర్నలిస్టులు సోమవారం పెద్దఎత్తున ఆందోళన నిర్వహించారు. హనుమకొండలోని ప్రెస్ క్లబ్ నుంచి సీపీ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి సీపీ అంబర్ కిషోర్ ఝాకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారపు సదయ్య సీనియర్ జర్నలిస్టులు బీఆర్ లెనిన్ , గడ్డం కేశవమూర్తి, అనిల్ మాట్లాడుతూ ఆదివారం వరంగల్ లో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ, శంకుస్థాపన కార్యక్రమానికి మంత్రులు కొండా సురేఖ, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరైన సందర్భంలో వార్తల కవరేజ్ కు వెళ్లిన జర్నలిస్టులపై డీసీపీ అకారణంగా దుర్భాషలాడటం వారు తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభంగా ఉన్న జర్నలిస్టులపై దురుసుగా ప్రవర్తించిన డీసీపీ బారిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. దీనిపై స్పందించిన సీపీ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ జరిగిన ఘటనపై శాఖాపరమైన విచారణ జరిపించి, బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కోశాధికారి అమర్, ఉపాధ్యక్షులు దుర్గాప్రసాద్, యంసాని శ్రీనివాస్, వర్మ, బొడిగె శ్రీనివాస్, గోకారపు శ్యామ్, టీయూడబ్ల్యూజే (ఐజేయూ) వరంగల్, జిల్లాల అధ్యక్షులు వి. రాంచందర్, జిల్లా కార్యదర్శి మట్టా దుర్గా ప్రసాద్, హనుమకొండ జిల్లా కార్యదర్శి తోట సుధాకర్, నేషనల్ కౌన్సిల్ మెంబర్ మిద్దెల రంగనాథ్, రాష్ట్ర కార్యరద్శి గాడిపెల్లిమధు గౌడ్, ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, డెస్క్ జర్నలిస్టుల సంఘం నాయకుడు సీహెచ్ సోమనర్సయ్య, సీనియర్ జర్నలిస్టులు కొరుకొప్పుల నరేందర్, రాజ్ కుమార్, హరీశ్, ధనుంజయ, సుభాష్, తదితరులు పాల్గొన్నారు.

### డీసీపీ బారీపై ఇంతేజార్ గంజ్ పీఎస్ లో ఫిర్యాదు..

ఎస్ఎన్ఎం క్లబ్ వద్ద అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన పలు మంత్రుల కార్యక్రమంలో తూర్పు జర్నలిస్టులపై పరుష పదజాలంతో దూషించిన వరంగల్ సెంట్రల్ జోన్ డీసీపీ బారీపై చర్యలు తీసుకోవాలంటూ ఇంతేజార్ గంజ్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై స్పందించిన పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా యూనియన్ నాయకులు, పలు జర్నలిస్టు బృందాలతో కలిసి చర్చలు జరపగా సరిగా స్పందించకపోవడంతో జర్నలిస్టు నాయకులు సంతృప్తి చెందక సెంట్రల్ జోన్ డీసీపీ బారీపై ఇంతేజార్ గంజ్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఇంతేజార్ గంజ్ పోలీస్ స్టేషన్లో డీసీపీ బారీపై విడివిడిగా ముగ్గురు జర్నలిస్టులు ఫిర్యాదు చేశారు.

## పౌష్టికారంతోనే ఆరోగ్యవంతమైన సమాజం

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**వరంగల్ వాయిస్, ములుగు :** పౌష్టికారంతోనే ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పోషణ పక్షం కార్యక్రమాలపై జిల్లా స్థాయి అధికారులతో సన్నాహ సమావేశంలో భాగంగా గోడ పత్రికలను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ పోషణ పక్షం కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా ఈనెల 9 నుంచి 23 వరకు వివిధ అనుబంధ శాఖలు అధికారుల సమన్వయంతో గ్రామం, మండలం, ప్రాజెక్టు జిల్లా స్థాయిలలో నిర్వహించే కార్యక్రమాల షెడ్యూల్ గురించి వివరించారు. నిర్దేశించిన కార్యక్రమాలలో అనుబంధ శాఖల గ్రామ మండల జిల్లా స్థాయి అధికారులందరూ పాల్గొని ఆయా స్థాయిలలోని ప్రజలకు గర్భిణీలకు పౌష్టికాహారం విశిష్టతను తెలపాలన్నారు. ఈ విషయాలను ఈ కార్యక్రమం ద్వారా తెలియజేయాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సత్య పాల్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారిని స్వర్ణలత లెనినా, వివిధ శాఖల కారులు, నాలుగు ఐసీడీఎస్ ప్రాజెక్ట్ ల సీడీపీఓలు, సూపర్ వైజర్స్, పోషణ అభియాన్ సిబ్బంది, జిల్లా బాలల పరిరక్షణ విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీపీని కలిసిన వరంగల్ నూతన ఏసీపీ



**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ డివిజనల్ నూతన ఏసీపీగా బాధ్యతలు చేపట్టిన నందిరాం నాయక్ వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూను మార్యాదపూర్వకంగా కలుసుకొని మొక్కను అందజేశారు.

## నూతన ఇన్ స్పెక్టర్లు..



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఇటీవల వరంగల్ పోలీస్ కమిషనరరేట్ పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్లు, ఇతర విభాగలకు నూతన ఇన్ స్పెక్టర్లు బాధ్యతలు చేపట్టిన ఇన్ స్పెక్టర్లు సోమవారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూను మర్యాద పూర్వకంగా కలుసుకొని మొక్కలను అందజేశారు. పోలీస్ కమిషనర్ ను మర్యాదపూర్వకం కలిసిన వారిలో శ్రీధర్, కిషన్, శివకుమార్, రమేష్, సువర్ణ, రవికుమార్, పవన్ కుమార్, రాజు, క్రాంతికుమార్, నాగబాబు, సూర్యప్రసాద్, సత్యనారాయణ రెడ్డి, బాలకృష్ణ ఉన్నారు.

## 31వ డివిజన్‌లో పర్యటించిన ఎమ్మెల్యే నాయిని



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** నగరంలోని 31వ డివిజన్ దీన్ దయాళ్ నగర్ లో సోమవారం వరంగల్ పశ్చిమ శాసన సభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొని అభివృద్ధి పనులకు ప్రతిపాదనలను, ప్రజా సమస్యలను త్వరితగతిన పూర్తి చేయాలను ఎమ్మెల్యే నాయిని ఆదేశించారు. డివిజన్ లో ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున ఆరు గ్యారంటీ స్కీంలో భాగంగా జీరో బిల్ కరెట్ బిల్లును నాయిని రాజేందర్ రెడ్డి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్, కార్పొరేటర్లు నెక్కొండ కల్పన కిషన్ కుమార్, మానస రాంప్రసాద్, చీకటి శారద ఆనంద్, మాజీ కార్పొరేటర్లు తాడిశెట్టి విధ్యాసాగర్, రవి నాయక్, కార్పొరేటర్ గా పోటీచేసిన నాయిని లక్ష్మా రెడ్డి, అభ్యర్థి నలుబొల సతీశ్, తోట పవన్, డాక్టర్ శ్రవణ్ సయ్యద్ అఫ్సర్, వల్లపు ఐలయ్య, బొంత వెంకన్న, ఆలాకుంట శ్రీనివాస్, వల్లపు సాయిలు, వల్లపు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మరికుక్కల వెంకటయ్యకు నివాళి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం టౌన్ సీనియర్ నాయకులు మరికుక్కల వెంకటయ్య భౌతికకాయానికి రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షుడు మైలారపు వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా పాల్గొని వెంకటయ్య పార్థీవ దేహనికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మరికుక్కల సారయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు యామంకి శ్రీనివాస్, రైతు సంఘం జిల్లా నాయకులు రాపర్తి సోమయ్య, రజక సంఘం నాయకులు ఓరుగంటి మనోహర్, మరి కుక్కల రాములు, మరి కుక్క యాదయ్య, మైలారం యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# అక్కెరాక్షర శతకం పుస్తకావిష్కరణ



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఆధునిక సాహిత్యంలో ఎన్నో ప్రక్రియలు పుట్టుకవస్తున్నప్పటికీ సంప్రదాయ సాహిత్యంలోని పురాణ, ప్రబంధ, కథాకావ్యాల కంటే శతక ప్రక్రియ ఎక్కువ ప్రాచుర్యం పొంది నేటికీ నిలిచి యుండడమే కాకుండా యువకవుల కలాలతో భవిష్యత్తులోనూ విరాజిల్లనుందన్నారు. కవి అనుభవం, మనస్తత్వాని కనుగుణంగా నీతి, భక్తి, శృంగార, వైరాగ్య శతకాలు సృష్టించబడతాయనీ ఈ కవి తన శతకంలో నీతికి, భక్తికి స్థానం కల్పించాడని అన్నారు. హనుమకొండ లష్కర్ బజార్ లోని ప్రాక్టీస్ ఇంగ్లీషు మీడియం ప్రాథమిక పాఠశాల సమావేశ మందిరంలో కాకతీయ పద్యకవితా వేదిక ఆధ్వర్యంలో సమస్యా పృచ్ఛక చక్రవర్తి, పద్య వశంకరులు బ్రహ్మశ్రీ కంది శంకరయ్య అధ్యక్షతన వర్ధమాన కవి, విశ్రాంత చిత్రకళోపాధ్యాయులు అక్కెర కరుణాసాగర్ రచించిన తొలి శతకం ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ఆచార్య బన్న అయిలయ్య కేయూ ఆర్ట్స్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ ప్రసంగిస్తూ కవిలో మంచి పదాడంబరత, భావపుష్టి ఉన్నదని భవిష్యత్తులో వీరు మరిన్ని రచనలు చేసి పేరు గడించాలని ఆకాంక్షిస్తూ ఆశీర్వదించారు. పుస్తకావిష్కరణ కాగానే పుస్తక రచయిత అక్కెర కరుణాసాగర్ కృతిభర్త, పద్యగురువైన తాడూరి మోహనాచార్యులను, ముఖ్య అతిథి ఇటీవలే పదవీవిరమణ పొందిన ఆచార్య బన్న అయిలయ్య కేయూ ప్రొఫెసర్ లను ఘనంగా సత్కరించారు. డాక్టర్ మడత భాస్కర్ పుస్తక సమీక్ష చేశారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్, కవి కేవీఎన్ చారి, రిటైర్డ్ విద్యాధికారి రమేశ్వర రాజు, అష్టావధానులు చేపూరి శ్రీరామ్, తిరుక్కోవళ్లూర్ శ్రీ హర్ష, జీడికంటి శ్రీనివాసమూర్తి, పీఎస్ హెచ్ఎం ధర్మయ్య, నెల్లికుదురు ఉద్యోగుల సంఘం అధ్యక్షులు గడ్డం యాలాద్రి, కాకతీయ పద్యకవితా వేదిక కోశాధికారి కొండ యాదగిరి, వందన సమర్పన చేశారు. వేదిక సభ్యులు సిద్దెంకి బాపు, గుంటి విష్ణుమూర్తి పాల్గొని కరుణాసాగర్ కు అభినందనలు తెలియజేస్తూ సన్మానించారు. కవులు, రచయితలు, కరుణాసాగర్ బంధుమిత్రులు మధ్య పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం సందడిగా సాగింది.

## ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్ చారిత్రాత్మక నిర్ణయం



**వరంగల్ వాయిస్, నడికూడ :** ప్రభుత్వ పాఠశాలలకు, కళాశాలకు ఉచిత విద్యుత్ అందిస్తామని నిన్న సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి చేసిన ప్రకటనపై పీ ఆర్ టీయూ నడికూడ మండల శాఖ అధ్యక్షుడు అచ్చ సుదర్శన్ హర్షం వ్యక్తం చేశారు. నిన్న జరిగిన ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో సీఎం సమావేశం నిర్వహించడం ఒక మంచి సంప్రదాయమని తెలిపారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయ సమస్యలపై సబ్ కమిటీని ఏర్పాటు చేయడం శుభ పరిణామమన్నారు. పేద ప్రజలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్న సీఎం, అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో బడుగు బలహీన వర్గాల ప్రజలకు చెందిన పేద విద్యార్థులు చదువుతున్న పాఠశాలలకు ఉచిత విద్యుత్ ఇస్తామని ప్రకటించడం చారిత్రాత్మక నిర్ణయమని కొనయాడారు. గతంలో కరెంటు బిల్లులపై ఎందరో ప్రధానోపాధ్యాయులకు విద్యుత్ శాఖ నుంచి మెమోలు కూడా రావడం జరిగిందన్నారు. ప్రజా పాలనలో చాలామంది ప్రధానోపాధ్యాయులు పాఠశాలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని, స్కావెంజర్స్ ను ఇవ్వాలని దరఖాస్తులు అధికారులకు చేశారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి పాఠశాలకు ఉచిత విద్యుత్, స్కావెంజర్ ప్రకటనపై పీఆర్ టీయూ నడికూడ మండల శాఖ అధ్యక్షుడు అచ్చ సుదర్శన్ హర్షం వ్యక్తం చేస్తూ, రేపు జరగబోయే సబ్ కమిటీలు ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావలసిన డీఏలపై సముచిత నిర్ణయం తీసుకుంటారని, అదేవిధంగా పీఆర్సీ త్వరలో అమలు చేస్తారని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

## కుష్టు వ్యాధిపై ఇంటింటి సర్వే



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** తొర్రూర్ డివిజన్ కేంద్రంలో కుష్టుజి వ్యాదిపై ఇంటింటా సర్వే నేటి నుంచి 14రోజులు 24మార్చి వరకు నిర్వహించనున్నారు. తొర్రూరు డివిజన్ పరిధిలో సుమారు 77,394 కుటుంబాలు ఉండగా సర్వే కోసం 270 బృందాలు, 25 మంది సూపర్ వైజర్లను ఏర్పాటు చేశారు. డివిజన్ పరిధిలో మొత్తం 40మంది వ్యాధిగ్రస్తులు మందులు వాడుతున్నారు. వ్యాధి మైకో బాక్టీరియం లెప్ర అనే సూక్ష్మ క్రిమి ద్వారా సంక్రమిస్తుందని, శరీరంపై గోదుమ రంగు, ఎరుపు, రాగి వర్ణం ,కలిగిన మొద్దు బారిన స్పర్శ లేని మచ్చలు రావడం జరుగుతుందని తెలిపారు. ఒకరి నుంచి మరొకరికి గాలి ద్వారా తుంపర్ల వ్యాప్తి జరుగుతుందని ప్రాథమిక దశలో గుర్తించి సకాలంలో మందులు వాడితే నూరు శాతం నివారించేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. వ్యాధి సోకిన 3 నుంచి 8 సంవత్సరాల తరువాత లక్షణాలు కనిపిస్తాయని చెప్పారు. చికిత్స అందకపోవడంతో ఆంగవైకల్యం కూడా ఏర్పడుతుందని, ప్రభుత్వం ఉచితంగా చికిత్సను ప్రభుత్వ ఆసుపత్రిలో అందచేయడం జరుగుతుందని డివిజన్ డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ వనాకర్‌రెడ్డి తెలిపారు.

# కాంగ్రెస్ టికెట్ రేసులో ప్రసాద రాజు ముందంజ



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కాంగ్రెస్ పార్టీ వరంగల్ పార్లమెంట్ స్థానానికి టికెట్ ఆశిస్తున్న వారిలో హనుమకొండకు చెందిన శివరాశి ప్రసాదరాజు తెరమీదికి రావడం ఆసక్తి రేపుతుంది. కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడు, వివిధ పదవులు నిర్వహించిన ప్రసాదరాజు పార్టీ టికెట్ రేసులో ఉండడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. వరంగల్ స్థానానికి టికెట్ ఆశిస్తున్న ఆయన ప్రజల్లో మంచి గుర్తింపు ఉన్న వ్యక్తి అని చెబుతున్నారు. గతంలో ఆయన పార్టీ తరపున వివిధ పదవులు నిర్వహించారు. 1965-69 కాలంలో వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. 1987-99వరకు వరంగల్ మున్సిపల్ చైర్మన్ గా పనిచేశారు. అదే కాలంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వైస్ చైర్మన్ గా సేవలందించారు. 1989 నుంచి 1991, 1996 వరకు జరిగిన అసెంబ్లీ, లోక్ సభ అభ్యర్థుల విజయానికి ఎనలేని కృషి చేశారు. 1987-1992 వరకు వరంగల్ నగర ప్రజలకు మంచినీటి సరఫరా దోమల నిర్మూలన, వీధిలైట్లు, రోడ్లు, పార్కుల అభివృద్ధి తదితర అభివృద్ధి పనులు చేసి నగర ప్రజల మన్నలను పొందారు. కూరగాయల వ్యాపారులకు రుణాలు మంజూరు చేయించారు. రిక్షా పుల్లర్లకు, హమాలీలకు ఉపాధి అవకాశాలు కల్పించారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా నియోజకవర్గ అభివృద్ధే కర్తవ్యంగా భావించే ప్రసాదరాజుకు పార్టీ టికెట్ ఇస్తే భారీ మెజారిటీతో గెలవడం తథ్యమని నగర ప్రజల్లో, గ్రామీణ ప్రజల్లో చర్చ జరుగుతుంది. 2000 నుంచి 2002 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ టెలికాం శాఖ డైరెక్టర్ గా పని చేసిన ఆయన విద్యావంతుడు కావడం, ప్రజల్లో సుపరిచితుడు కావడం ఆయన గెలుపుకు దోహద పడవచ్చునని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. కాగా 2006లో హైదరాబాదులో నిర్వహించిన కాంగ్రెస్ ప్లీనరీ సమావేశాల్లో ఈయన కన్వీనర్ సభ్యుడిగా ఉండి పార్టీ అగ్ర నాయకులలో గుర్తింపు పొందారు. వరంగల్ లోక్ సభ స్థానానికి కాంగ్రెస్ టికెట్ ఆశిస్తున్న వారి సంఖ్య ఎక్కువగా ఉన్నప్పటికీ అన్నీ అర్హతలు ఉన్న ఆస్పిరెంట్ ప్రసాద రాజు అని ప్రజల్లో చర్చ జరుగుతుంది. ప్రజల కోసం అహర్నిషలు కృషి చేసే ఆయనకు టికెట్ రావాలని ఆశిద్దాం. తనను పార్టీ గుర్తించి తనకే టికెట్ ఇస్తుందని ప్రసాదరాజు ధీమాతో ఉన్నారు.

# మహిళా సదస్సుకు వెళ్లేందుకు ఏర్పాట్లు చేయండి

## కలెక్టర్ సిక్తా పట్నాయక్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో మంగళవారం జరగనున్న మహిళా సదస్సుకు జిల్లా నుంచి మహిళలు వెళ్లేందుకు అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో డీఆర్డీఏ, ఎంపీడీవోలు, ఇతర అధికారులతో మహిళా సదస్సు విజయవంతంపై, ప్రజా పాలన సేవా కేంద్రాల నివేదిక సమన్వయ సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ మహిళా సదస్సుకు మహిళలు వెళ్లేందుకు బస్సులతో పాటు అల్పాహారం, భోజన, ఇతర వసతులను అధికారులు సమన్వయంతో ఏర్పాటు చేయాలన్నారు. ఆయా ప్రాంతాల నుంచి బయలుదేరడం మొదలుకొని మీటింగ్ అనంతరం మళ్లీ గమ్యం చేరే వరకూ అంతా సాఫీగా ఉండేవిధంగా ఏర్పాట్లు ఉండాలన్నారు. జిల్లా నుంచి పన్నెండు వందల మంది సభకు వెళ్తుండగా అందుకు అన్నీ ఏర్పాట్లు ఎక్కడ కూడా ఇబ్బంది లేకుండా అధికారులు చూసుకోవాలన్నారు. ప్రజాపాలన సేవా కేంద్రాలలో ఇప్పటివరకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, సవరణలు ఎలా జరుగుతున్నాయనే వివరాలను ఎంపీడీవోలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మహిళా సదస్సు సంబంధించిన పలు ఏర్పాట్లను గురించి డీఆర్డీఓ నాగజ్యోతి వివరించారు. ప్రతి మండలానికి రెండు బస్సులను ఏర్పాటు చేస్తున్నామని, మండలం నుంచి వందమంది చొప్పున సదస్సుకు వెళ్లేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. బస్సులో ఏపీఎం లైజన్ అధికారిగా ఉంటారని, అసిస్టెంట్ లైజన్ అధికారి, ఒక పోలీస్ పర్సన్ ఉంటారని అన్నారు. ఘట్ కేసర్ వద్ద ఒక ఫంక్షన్ హాల్ లో భోజన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. సమన్వయంతో విజయవంతంగా ఏర్పాట్లు చేస్తామన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో విద్యాలత, డిపీవో లక్ష్మి రమాకాంత్, అడిషనల్ డీఆర్డీవో శ్రీనివాసరావు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

## త్రిచక్ర వాహనాలతో మత్స్యకారులకు మెరుగైన ఉపాధి

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు




**వరంగల్ వాయిస్, భూపాలపల్లి :** మత్స్యకారుల జీవితాలలో వెలుగులు నింపి వారికి మెరుగైన ఉపాధి లభించేందుకు త్రి చక్ర వాహనాలు ఎంతో ఉపయోగపడతాయని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. జయ శంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని పాత కలెక్టర్ కార్యాలయం ఆవరణలో మత్స్య శాఖ అధ్వర్యంలో ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన క్రింద 22 మంది లబ్ధిదారులకు రూ. 73.52లక్షల విలువ చేసే త్రి చక్ర వాహనాలను 39.00 లక్షల సబ్సిడిపై అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ రాష్ట్రంలో విరివిగా మత్స్య సంపద ఉన్నదని రాష్ట్ర ప్రభుత్వం మత్యకారుల అభివృద్ధికి అనేక రకాలుగా కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి అవినాష్, ఆర్డీఓ మంగీలాల్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కరప్రతాల ఆవిష్కరణ



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ లో ప్రపంచ వినియోగదారుల దినోత్సవం సందర్భంగాహనుమకొండ జిల్లా డీసీఐసీ అధ్యక్షుడు డాక్టర్ రతన్ సింగ్ ఠాకూర్ ఆధ్వర్యంలో కరపత్రాలను హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సోమవారం విడుదల చేశారు. ఈ కార్యక్రమం లో జాయింట్ కలెక్టర్ డీఆర్డీఏ, ఆర్డీఓ, డీఎస్ఓ వసంత లక్ష్మి, వినియోగదారుల సంఘం కార్యకర్త కందుకూరు విజయరావు, విజిలెన్స్ కమిటీ మెంబర్ బండ కాళిదాసు, వరంగల్ కన్స్యూమర్ కౌన్సిల్ ఆర్థిక కార్యదర్శి చేరాల సర్వేషం, అనేక మంది కన్స్యూమర్ ఆక్టివిస్ట్స్ పాల్గొన్నారు.

## ఎస్బీఐ చైర్మన్‌ను వెంటనే అరెస్టు చేయాలి



**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి :** సుప్రీంకోర్టు ఆదేశాలను ధిక్కరించిన ఎస్బీఐ చైర్మన్ ను వెంటనే అరెస్టు చేయాలని సీపీఎం రఘునాథపల్లి మండల కార్యదర్శి గంగాపురం మహేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం స్థానిక రఘునాథపల్లి మండల సెంటర్ లోని ఎస్బీఐ బ్యాంకు ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం మహేందర్ పాల్గొని మాట్లాడుతూ ఎన్నికల బాండ్ల వివరాలను బహిర్గతం చేయకుండా మోడీ(బీజేపీ) ప్రభుత్వానికి తొత్తుగా వ్యవహరిస్తూ సుప్రీంకోర్టు ఆదేశాలను ధిక్కరించిన ఎస్బీఐ చైర్మన్ ను అరెస్టు చేయాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ప్రజలను సమీకరించి ఆందోళనలు చేపడతామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కడారి ఐలయ్య, మైలారం వెంకటేశ్వర్లు, జిల్లా ఎస్ఎఫ్ఐ మండల సెక్రెటరీ పొదల లవకుమార్, ఆరూరి లక్ష్మయ్య, శంకరయ్య, మల్లయ్య, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## వేసవి కాలం కార్యాచరణ ప్రణాళికపై సమీక్ష



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** మున్సిపాలిటీ కార్యాలయంలో నీటి సరఫరాకు సంబంధించిన వేసవి కాలం కార్యాచరణ ప్రణాళికపై మున్సిపల్ చైర్మన్ డా. పాల్వాయి రాంమోహన్ రెడ్డి అధ్యక్షతన కమిషనర్ నోముల రవీందర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మహబూబాబాద్ పట్టణంలో వార్డులలో ఉన్నటువంటి నీటి సరఫరా సమస్యలను కౌన్సిలర్లు తెలుపగా పరిష్కరించేందుకు, పట్టణంలో వేసవి కాలంలో నీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు వేసవి కార్యాచరణ ప్రణాళికలో భాగంగా చేయాల్సిన ప్రత్యామ్నాయ ఏర్పాట్ల కోసం కౌన్సిల్ లో చర్చించారు. చైర్మన్ మాట్లాడుతూ పట్టణంలో నీటి సరఫరా సమస్యలు, వేసవి కాలంలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేయడం జరిగిందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి వారి సహకారంతో పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. డీఈ ఉపేందర్, బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ చిట్యాల జనార్దన్, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ వెన్నం లక్ష్మా రెడ్డి, సీపీఎం ఫ్లోర్ లీడర్ సూర్నపు సోమయ్య, సీపీఐ ఫ్లోర్ లీడర్ అజయ్ సారధి, వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్, విద్యుత్ అధికారులు, ఇంజినీరింగ్ నీటిసరఫరా సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా అపూర్వ విద్యార్థుల సమ్మేళనం



**వరంగల్ వాయిస్, కేసముద్రం :** ప్రతి ఒక్కరూ పాజిటివ్ దృక్పథంతో మెలగాలని, అది జీవితంలో ఉన్నత స్థానానికి తీసుకువెళుతుందని నాటి ప్రధానోపాధ్యాయుడు స్వరాజ్ బాబు అన్నారు. ఆదివారం స్థానిక రెడ్డి ఫంక్షన్ హాల్ లో జడ్పీ హైస్కూల్ 2002-03 పదో తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి పాఠశాల పూర్వ రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడితో పాటు ఆ బ్యాచ్ కు బోధించిన ఉపాధ్యాయులు ఉపేందర్ రెడ్డి,రమేష్ రెడ్డి, నమ్మాళ్ వార్, రాజవీరు, లక్ష్మయ్య, వెంకటేశ్వర్లు, దుర్గాప్రసాద్, అజీజ్ ఖాన్, మురళీకృష్ణ, సాయిలు, కళ్యాణి, బండారు మధు, రిటైర్డ్ అటెండర్ మదార్ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో 2002-03 పదో తరగతి పూర్వ విద్యార్థులు నద్దునూరి అశోక్ స్టాలిన్, మిట్టగడుపుల మహేందర్, చిట్ల సంపత్, లింగాల నేతాజీ, ముదిగిరి సాంబయ్య, భూక్య బాలు, గొట్టం లవన్, బోడ బాలరాజు, భూక్య వాల్య, జయ, ముల్క జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## సమస్యనాత్మక పోలింగ్ కేంద్రాల తనిఖీ



**వరంగల్ వాయిస్, కేసముద్రం :** మండలంలోని సమస్యనాత్మక పోలింగ్ కేంద్రాలను సోమవారం మహబూబాబాద్ డీఎస్పీ తిరుపతిరావు, మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య, ఎస్సై వంశీధర్ తదితరులు సందర్శించారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సమస్యనాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేయాల్సిన బందోబస్తుపై సమీక్షించారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**వరంగల్ వాయిస్, వరంగల్ :** నగరంలోని 36వ డివిజన్ పుప్పాల గుట్టలోని శ్రీ ముత్యాలమ్మ ఆలయంలో అభివృద్ధి పనులకు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సుస్మిత గార్డెన్ యజమాని ఎల్ శ్రీనివాస్ పూజా కార్యక్రమం నిర్వహించి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

## బల్దియాలో ప్రజావాణి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ప్రజావాణిల(గ్రీవెన్స్) కార్యక్రమాన్ని పురస్కరించుకొని సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హల్ లో నిర్వహించిన కార్యక్రమంలో అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్, వివిధ విభాగాల ఉన్నతాధికారులు హాజరై ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాలకు చెంది అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారీగా ఇంజినీరింగ్-17, హెల్త్ అండ్ సానిటేషన్-08, ప్రాపర్టీ టాక్స్ (రెవెన్యూ)-11, టౌన్ ప్లానింగ్-22 మొత్తం 58 ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో సిటీ ప్లానర్ వెంకన్న, ఎస్ఈలు కృష్ణ రావు, ప్రవీణ్ చంద్ర, సీఎంహెచ్ఓ డా.రాజేష్, సెక్రెటరీ విజయ లక్ష్మి, హెచ్ఓ రమేష్, డిప్యూటీ కమిషనర్లు రవీందర్, కృష్ణారెడ్డి, డీసీపీ ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ప్రశ్నించే తత్వం అలవర్చుకోవాలి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** మహిళలు తమ ఆలోచనలను ఆచరణలో పెట్టి ప్రశ్నించే స్థాయికి ఎదగాలని ది. జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ తెలంగాణ రాష్ట్ర వైస్ ఛైర్మన్ , అనురాగ్ హెల్పింగ్ సొసైటీ అధ్యక్షురాలు డాక్టర్ కరుకాలఅనితా రెడ్డి అన్నారు, అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు పురస్కరించుకొని సుబేదారిలోని వనం మహిళా సొసైటీ ఆధ్వర్యంలో సిస్టర్ నిర్మల అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. 200 మంది మహిళలు పాల్గొనగా అశుంత నిలయం హాల్ లో ఈ కార్యక్రమంనిర్వహించారు. ముఖ్య అతిథిగా డాక్టర్ అనితా రెడ్డి, విశిష్ట అతిథిగా ఫెర్టి9 సంతాన సాఫల్యత కేంద్రం ప్రతినిధి డాక్టర్ అనూష పాల్గొన్నారు. మహిళలకు ఆర్థిక ఎదుగుదల సమాజ కుటుంబ సహకారం లభించిన నాడే మహిళల దినోత్సవాలకు సార్థకత చేకూరుతుందని, మహిళలు తమ ఆలోచనలను ధైర్యంగా ఆచరణలో పెట్టి ఆర్థికంగా ఎదగాలని డాక్టర్ అనితా రెడ్డి అన్నారు. డాక్టర్ అనూష మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంగా ఉంటే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. 40 సంవత్సరాల పైబడిన మహిళలు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. అనంతరం ఫెర్టి9 ఆసుపత్రి ద్వారా ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనితా రెడ్డి, డాక్టర్ అనూష, సిస్టర్ నిర్మల, ఎర్ర శ్రీకాంత్, సంతోష్, డాక్టర్స్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. తను అడుగగానే ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన ఫెర్టి9 ఆసుపత్రి వైద్య బృందాన్ని డాక్టర్ అనితా రెడ్డి ఈ సందర్భంగా అభినందించారు.

## మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటుపై ప్రభుత్వం స్పష్టతనివ్వాలి

### సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ దేవయ్య పటేల్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటుపై హామీ ఇవ్వడంతో, మున్నూరుకాపు సామాజిక వర్గం మద్దతుతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఇచ్చిన మాటకు కట్టుబడి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం వచ్చే పార్లమెంట్ ఎన్నిక లోపు, ఈ నెల 12న జరిగే రాష్ట్ర క్యాబినెట్ మీటింగ్‌లో మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటుపై స్పష్టతను ఇవ్వాలని మున్నూరుకాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొండా దేవయ్య పటేల్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్పొరేషన్ ఏర్పాటు సాధన దిశగా మున్నూరు కాపులను చైతన్య పరిచేందుకు 33 జిల్లాల పర్యటనలో భాగంగా సోమవారం హనుమకొండ ప్రెస్ క్లబ్ లో ప్రెస్ మీట్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా సంఘం అధ్యక్షుడు కటకం పెంటయ్య అధ్యక్షతన హనుమకొండలో ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్య మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటును విస్మరించిందన్నారు. ఎన్నో పర్యాయాలు ఉద్యమాలు చేసిన, పోస్టుల కార్డు ఉద్యమం చేపట్టినప్పటికి గత పాలకులు కార్పొరేషన్ ఏర్పాటును పెడ చెవిన పెట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 54 శాతం ఉన్న బీసీలలో 24 శాతంగా ఉండి, సుమారు 60 లక్షల జనాభా కలిగిన మున్నూరుకాపు కుల బంధావులను ఆర్థికంగా, విద్య, రాజకీయంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేయాలని దేవయ్య కోరారు. మున్నూరుకాపు సంక్షేమం కోసం కార్పొరేషన్ ను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రతి జిల్లాకు రెండు ఎకరాల భూమి తో పాటుగా, అభివృద్ధికి 5వేల కోట్ల నిధులు మంజూరు చేయాలని కోరారు. మున్నూరు కాపు పిల్లల విద్యాభివృద్ధి కోసం ప్రతి మండలానికి వసతి గృహాన్ని ఏర్పాటు చేయాలని తెలిపారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలో మున్నూరుకాపులకు సీటు కేటాయింపులో సముచిత స్థానం కల్పించాలని అన్నారు. ఎమ్మెల్సీ కేటగిరీలో నామినేటెడ్ పోస్టులు మున్నూరు కాపులకు ఇవ్వాలని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీకి కట్టుబడి, వచ్చే రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో స్పష్టతను ఇవ్వకపోతే, లక్షలాది మంది మున్నూరుకాపు కులస్థులతో హైద్రాబాద్ లో సింహగర్జన చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మున్నూరుకాపు డెవలప్ మెంట్ ఫోరం అధ్యక్షుడు ఎడ్ల రవి పటేల్, మున్నూరుకాపు రాష్ట్ర యూత్ ప్రెసిడెంట్ బండి సంజీవ్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కోఆర్డినేటర్ రవికుమార్, రాష్ట్ర కార్యదర్శి పెరుకారి శ్రీధర్ రావు బండి కుమారస్వామి, కడల పద్మ, మాజీ కార్పొరేటర్ మేడిది మధుసూదన్, చాగంటి శ్రీనివాస, పూజారి సత్యనారాయణ, మాందాటి మనోజ్ కుమార్, బండి రమేష్, తోట నవీన్, తోట రమేష్, మల్లికార్జున రావు, సారంగపాణి, కోల జనార్ధన్, కోడితెల రాము పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలన అంటేనే దగా



### మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

**వరంగల్ వాయిస్, పరకాల :** పట్టణంలోని పద్మశాలి భవనంలో పరకాల పట్టణ, పరకాల, నడికూడ మండలాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో ఏర్పాటుచేసిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ స్వార్థ రాజకీయాల కోసం పార్టీలు మారిన వారితో నష్టం లేదన్నారు. కొత్త వారికి అవకాశాలిస్తామని, నాయకులు, కార్యకర్తలు ధైర్యంగా ఉండాలనిచ మీకు అండగా నేనుంటానని భరోసానిచ్చారు. ఆరు గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ప్రజల్లో వ్యతిరేకత మొదలై పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. పార్టీలు మారిన వారు ఎందుకు మారామా అని పచ్చాత్తాపం పడేరోజులు త్వరలోనే ఉన్నాయని అన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యేకు పరకాలలో అభివృద్ధి కనిపిస్తలేదనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులను బెదిరింపులకు గురిచేస్తూ పార్టీ మారాలని బలవంతపు చర్యలు మానుకోవాలని హెచ్చరించారు. ప్రజాపాలనపై దృష్టి పెట్టి మీరిచ్చిన హామీల అమలకు కృషిచేయండని హితవు పలికారు. పార్టీ ఫిరాయింపులకు కాదు, శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో నీళ్లు తక్కువగా ఉన్నాయి కెనాల్ ద్వారా సాగు నీళ్లు ఇచ్చే పరిస్థితులు లేవని, రైతులు బోర్లు బావులపైనే ఆధారపడి వ్యవసాయం చేసుకోవాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి ఆదివారం కోనాయిమాకుల ఎత్తిపోతల పథకం సమీక్షలో చేసిన వాఖ్యలతో కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన ఏంటో అర్ధమవుతుందన్నారు. కాంగ్రెస్ పాలన అంటేనే దగా అని, అన్ని వర్గాలను మోసం చేస్తున్నదని విమర్శించారు. కల్లబొల్లి మాటలు చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. 420 హామీలు నెరవేర్చకపోతే కాంగ్రెస్‌ను నిలదీసి అడగాలన్నారు. ప్రజాక్షేత్రంలో నిలబెట్టి నిలదీయాలన్నారు. మనం ప్రశ్నించకపోతే ఐదేండ్లు ప్రజలను మోసం చేసుకుంటూ పోతారు. ఎండిన ఆకుల రాలిపోతెనే కొత్త ఆకులు వస్తాయన్నారు. పార్టీ నుంచి వెళ్లే వాళ్ళను వెళ్లనివ్వండన్నారు. నేడు బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో మంజూరైన పనులన్నీ రద్దు చేసిందెవరని ప్రశ్నించారు. మీకు చిత్తశుద్ధి ఉంటే గృహలక్ష్మి బిల్లులు ఇవ్వండి, వంద పడకల హాస్పిటల్ నిర్మాణం పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ, అధ్యక్షుడు మడికొండ శ్రీనివాస్, ఒకటో వార్డు కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్, పరకాల, నడికూడ మండలాల ఎంపీపీలు, జడ్పీటీసీలు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, సొసైటీ, మార్కెట్ చైర్మన్లు, సభ్యులు, పరకాల పట్టణ, పరకాల, నడికూడ మండల, గ్రామ, అనుబంధ కమిటీల అధ్యక్షులు, కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్బీఐ ఎలక్టోరల్ బాండ్ల వివరాలు వెల్లడించాలి

### సీపీఎం జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి డిమాండ్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఎలక్టోరల్(ఎన్నికల )బాండ్లను రద్దు చేస్తూ, వెంటనే ఎన్నికల బాండ్ల వివరాలు సుప్రీంకోర్టుకు సమర్పించాలని సుప్రీం కోర్టు ఎస్ బీఐ గత నెలలో ఆదేశించినా బీజేపీ ఒత్తిడితో ఇప్పటి వరకు సుప్రీం కోర్టుకు సమర్పించకపోవడాన్ని నిరసిస్తూ సీపీఎం కేంద్ర కమిటీ పిలుపు మేరకు పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఎస్ బీఐ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి మాట్లాడుతూ ఎలక్ట్రోల్ బాండ్లు వసూలు చేయొద్దని, ఇది రాజ్యాంగ విరుద్ధమని, సీపీఎం గతంలోనే చెప్పింది. అయినా బీజేపీ ఎన్నికల్లో డబ్బుల పంపిణీ ఉపయోగించడం కోసం ఈ ఎలక్షన్ బాండ్లను తీసుకొచ్చిందని, దీనిని వ్యతిరేకిస్తూ సీపీఎం సుప్రీంకోర్టులో కేసు వేయగా సుప్రీంకోర్టు ఎలక్ట్రోల్ బాండ్ రాజ్యాంగ విరుద్ధమని, ఈ వివరాలు ఈనెల 6లోపు సుప్రీంకోర్టుకు సమర్పించాలని చెప్పిన ఎస్బీఐ ఇవ్వకపోవడాన్ని చూస్తే ఎస్బీఐ ప్రజల బ్యాంకుగా కాకుండా బీజేపీ బ్యాంకుగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. దేశ అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలను సైతం ఎస్బీఐ బేఖాతరు చేయడం క్షమించరాని నేరమన్నారు. బీజేపీ అన్ని వ్యవస్థలను తన గుప్పెట్లో పెట్టుకున్నట్లు ఎస్బీఐని కూడా పెట్టుకున్నట్టు కనిపిస్తుందని అయన ఆరోపించారు. ఎన్నికల బాండ్ల పేరుతో వేల కోట్లు కార్పొరేట్ల వద్ద వసూళ్లు చేసిన బీజేపీ తన బండారం బయట పడుతుందన్న భయంతోనే వివరాలు వెల్లడించకుండా ఎస్బీఐ చైర్మన్ పై ఒత్తిడి చేస్తున్నట్టు అయన ఆరోపించారు. సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం ఎస్బీఐ వెంటనే ఎన్నికల బాండ్ల వివరాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం కార్యదర్శి వర్గ సభ్యులు టి.ఉప్పలయ్య, జిల్లా కమిటీ సభ్యులు వీరన్న, మంద సంపత్, కే. లింగయ్య, బి.భాను నాయక్, నాయకులు కే.కుమార్, ఎన్.కిషోర్, డి.రాజేందర్, వి.రాజు, ఏం.రమా, సందీప్, స్రవంతి, కోమల, వినోద, తదితరులు పాల్గొన్నారు.


## సీఎం రేవంత్ చిత్రపటానికి పాలాభిషేకం



**వరంగల్ వాయిస్, పరకాల :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులకు 21శాతం ఫిట్ మెంట్ తో పాటు పీఆర్సీ పెంచుతూ జూన్ ఒకటి నుంచి అమలు చేసి తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ కార్మికులకు లబ్ది చేయాలని సీఎం రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో తీసుకున్న నిర్ణయాన్ని రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించినారు. పరకాల నియోజకవర్గం శాసనసభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాలతో పరకాల నియోజకవర్గ హెడ్ క్వార్టర్ బస్ డిపో వద్ద పరకాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి, ఆర్టీసీ కార్మికులు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్, డీసీసీ వీవర్స్ సెల్ చైర్మన్ దాసరి భిక్షపతి, రాయపర్తి ఎంపీటీసీ పర్నం మల్లారెడ్డి, మాజీ ఎంపీపీ ఒంటేరు రాంమూర్తి, మండల కాంగ్రెస్ పార్టీ కోశాధికారి మాచబోయిన రాజు, మాజీ సర్పంచ్ ఇనగాల రమేష్, పట్టన వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు మంద నాగరాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి చందుపట్ల రాజారెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొమ్మకంటి చంద్రమౌళి, సీనియర్ నాయకులు చిన్నలా గోనాథ్, మాజీ వార్డు సభ్యులు లక్కం వసంత-శంకర్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మచ్చ సుమన్, చందుపట్ల రాజిరెడ్డి, సూర సతీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గూడెల్లి సదన్ కుమార్, కొక్కిరాల తిరుపతి రావు, ఉడుత సంపత్, బొచ్చు మోహన్, బొచ్చు అనంత్, దామ అనిల్, జలారపు కిరన్, మానీక్యమ్మ, మంద శ్యాం, దాసరి రమేష్, మడికొండ సంపత్, చంగల్, ఒంటేరు రవికుమార్, వీర్ల దిలీప్, తదితరులు పాల్గొన్నారు.

# భీమాకు.. పాజిటివ్ టాక్

గోపీచంద్ కథానాయకుడిగా ఎ.హర్ష దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'భీమా'. తాజాగా ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. దీంతో చిత్రబృందం ప్రత్యేక మీడియా సమావేశాన్ని ఏర్పాటుచేసి ప్రేక్షకులకు కృతజ్ఞతలు చెప్పింది. 'మంచి సినిమాను ఆదరించినందుకు అందరికీ ధన్యవాదాలు. ఇలాంటి కథకు నన్ను ఎంచుకున్నందుకు దర్శకుడికి కృతజ్ఞతలు చెప్పాలి. ఈ సినిమాలో నరేశ్ పాత్రకు మంచి ఆదరణ వచ్చింది. ఆయన స్క్రీన్‌పై కనిపిస్తున్నంతసేపు చప్పట్లు వినిపిస్తూనే ఉన్నాయి. ఇందులోని డైలాగులు, ÷ట్లు, మ్యూజిక్ ఇలా ప్రతిదాని వెనకాల ఎంతోమంది కష్టం ఉంది. తెరపై చూస్తే అది అర్థమైంది. నాకు వ్యక్తిగతంగా కామెడీ అంటే ఇష్టం. ఇందులో ఫస్ట్‌హాఫ్‌లో సన్నివేశాలు అందరికీ బాగా నచ్చాయి. నరేశ్, నాకు మధ్య సన్నివేశాలు చిత్రీకరించేటప్పుడే తెగ నవ్వొచ్చేది. కాసేపు పక్కకు వెళ్లి నవ్వుకొని వచ్చేవాడిని. నేను షూటింగ్ సమయంలో ఎంత ఎంజాయ్ చేశానో ఇప్పుడు ప్రేక్షకులు కూడా అలానే ఎంజాయ్ చేస్తున్నారు. అందరూ థియేటర్‌కు వెళ్లి సినిమా చూసి హాయిగా నవ్వుకోండి' అని గోపీచంద్ అన్నారు. 'నిన్న సినిమా విడుదలైన దగ్గర నుంచి ఫోన్లు వస్తూనే ఉన్నాయి. నా పాత్ర బాగుందని మొదట ఓవర్సీస్ నుంచి ఒకరు ఫోన్ చేశారు. ఆ తర్వాత ఇక్కడి ప్రేక్షకుల నుంచి మెసేజ్‌లు వస్తున్నాయి. సంక్రాంతి, దసరా సినిమాల లాగా 'భీమ్' శివరాత్రి సినిమా' అని నటుడు నరేశ్ అన్నారు.







## హాస్యభరితంగా.. ప్రేములు

మలయాళంలో కేవలం మూడు కోట్ల బడ్జెట్‌తో తీసిన 'ప్రేమలు' అనే సినిమా అక్కడ వంద కోట్లు కలెక్టు చేసి సంచలనం సృష్టించింది. ఈ సినిమాని ప్రముఖ దర్శకుడు రాజమౌళి కుమారుడు ఎస్ఎస్ కార్తికేయ తెలుగులో అదే పేరుతో విడుదల చేశారు. దీనికి దర్శకుడు గిరీష్ ఎడి. మలయాళం సినిమా నిర్మాతల్లో ప్రముఖ మలయాళ నటుడు ఫహాద్ ఫాజిల్ కూడా ఉండటం ఆసక్తికరం. యువతని బాగా ఆకర్షించే చిత్రంగా మలయాళంలో నిలిచింది. ఈ సినిమా షూటింగ్ చాలావరకు హైదరాబాదులో జరిగింది, అక్కడ సంచలనం సృష్టించిన సినిమా తెలుగులో విడుదలయి పాజిటివ్‌గా దూసుకెళ్తోంది. యువత, వారిమధ్య నడిచే చిన్న చిన్న ప్రేమకథలు, చిలిపి తగాదాలు, వినోదాత్మక సన్నివేశాలు, సంభాషణలతో ఇప్పుడున్న పరిస్థితికి తగ్గట్టుగా రాస్తే అవి విజయవంతం అవుతాయి అనటంలో సందేహం లేదు. ఈ నేపథ్యంలో వచ్చిన సినిమా 'ప్రేమలు'. అయితే ప్రతి సన్నివేశం వినోదాత్మకంగా ఉండేట్టు రాసుకున్నాడు. సాఫ్ట్ వేర్ కంపెనీలో ఉద్యోగులు ఎలా వుంటారు, సీనియర్స్ ఎలా ప్రవర్తిస్తారు, అవన్నీ బాగా చూపించాడు, దానికితోడు ఇందులో నటీనటులు ఆ పాత్రకి సరిపోయేట్టుగా నటించడం ఈ సినిమా విజయానికి కారణం అని చెప్పొచ్చు. సినిమా చూస్తున్నంత సేపూ నవ్వుతూనే వుంటారు. సినిమా అంతా యువత నేపథ్యంలో తీసి, వాళ్లనే టార్గెట్ చేసినా, అందరూ ఈ సినిమా చూసి ఎంజాయ్ చేయొచ్చు. క్లైమాక్స్ ఏమీ గొప్పగా ఉండదు, అందరూ ఊహించినట్టుగానే ఉంటుంది. హైదరాబాదులో ప్రదేశాలను మలయాళం చిత్ర నిర్వాహకులు ఇంత చక్కగా చూపిస్తుంటే, మన తెలుగు వాళ్ళు మనదగ్గరే ఇంత మంచి ప్రదేశాలను పెట్టుకొని చిత్రీకరణ కోసం ఎక్కడెక్కడికో వెళ్లి చెయ్యడం విచారకరం.సంగీతం బాగుంది. చివరగా, 'ప్రేమలు' సినిమా యువత నేపథ్యంలో వచ్చిన కథే అయినా, కుటుంబంతో సహా అందరూ చూడగలిగిన సినిమా. మొదటి నుండి చివరి వరకూ వినోదాత్మకంగా ప్రతి సన్నివేశంలోనూ నవ్వులు పండించే సినిమా ఇది. హాయిగా నవ్వుకోవచ్చు. తెలుగులో మాటలు రాసిన ఆదిత్యకి తెలుగు విజయంలో చాలావరకు క్రెడిట్ వెళుతుంది.

# తల్లి విజయ దుర్గ పేరుతో ..

మెగా మేనల్లుడు సాయిధరమ్ తేజ్ మరోసారి పేరు మార్చుకున్నాడు. తన తల్లి పేరును కలిపి సాయిదుర్గ తేజ్‌గా కొత్త పేరును ప్రకటించారు. అలాగే తన తల్లి విజయ దుర్గ పేరుతో  నూతనంగా ప్రారంభించిన ప్రొడక్షన్ హౌస్‌కు లోగోను కూడా విడుదల చేశారు. ఈ మేరకు మేనమామలు చిరంజీవి, నాగబాబు, పవన్ కల్యాణ్ ఆశీస్సులు తీసుకున్నారు. దీనికి సంబంధించిన ఫొటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు తేజ్. 'నా మాతృమూర్తి విజయదుర్గగారికి చిన్న బహుమతిగా ఆమె పేరుతో కొత్త ప్రొడక్షన్ హౌస్ ప్రారంభించాను. ఇక పేరు మార్పుపై మాట్లాడుతూ... తన తల్లి ఎప్పుడూ తనతో ఉన్నట్లుందనే ఉద్దేశంతో అలా చేసినట్లు పేర్కొన్నారు. నిర్మాణ సంస్థను నెలకొల్పాలనే కోరిక ఇన్నాళ్లకు నెరవేరిందని, దానికి విజయ దుర్గ ప్రొడక్షన్స్ పేరు పెట్టానన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన 'సత్య' ప్రెస్ మీట్ వేదికగా ఆ సంగతి చెప్పారు.తన కొత్త సినిమా 'గాంజా శంకర్' ఆగిపోయిందనే విషయంపై విలేకరి స్పందన కోరగా.. ఓ వెబ్‌సైట్‌లో ఆ సినిమా నిలిచిపోయిందనే ఆర్టికల్ చదివానని, ఆ తర్వాత అప్‌డేట్ గురించి తనకు తెలియదని సాయి తేజ్ వ్యంగ్యంగా సమాధానమిచ్చారు. ఆ సైట్ రాసిన వార్త వల్లే ఆ విషయం తనకు తెలిసిందన్నారు. రామ్ చరణ్‌తో కలిసి నటించే అవకాశం ఉందా? అనే ప్రశ్నకు ఇలా బదులిచ్చారు. 'నాగబాబు, పవన్ కల్యాణ్ మావయ్యలతో కలిసి నటించా. తర్వాత చిరంజీవి మామయ్యతో కలిసి తెరను పంచుకోవాలనేది లక్ష్యం. ఆ డ్రీమ్ పూర్తయ్యాక మా ఫ్యామిలీలోని ఇతర హీరోలతో కలిసి నటిస్తా' అని అన్నారు. సాయి ధరమ్, కలర్స్ స్వాతి ప్రధాన పాత్రల్లో నటించిన లఘు చిత్రమే 'సత్య'. నవీన్ విజయ్ కృష్ణ దర్శకత్వంలో రూపొందిన ఈ మ్యూజికల్ షార్ట్ ఫిల్మ్ పలు అంతర్జాతీయ అవార్డులు అందుకుంది. ఇంతవరకు నటుడిగా తెరపై వైవిధ్యభరితమైన పాత్రలతో అలరించిన ఆయన.. ఇప్పుడు చిత్ర నిర్మాతగానూ మారుతున్నట్లు ప్రకటించారు.





# డే అండ్ నైట్ చేస్తున్నాను

ఎస్తర్ కథానాయకురాలిగా మార్చి 15న  'మాయ' సినిమా విడుదలవుతోంది. రమేష్ నాని సినిమాకి దర్శకుడు, కాగా రాజేష్ నిర్మాత. ఒక సినిమా షూటింగ్ చేస్తున్నప్పుడు లంచ్ టైములో ఈ కథ వచ్చి దర్శకుడు రమేష్ నాని చెప్పారని, వెంటనే నచ్చి ఒకే చేసానని, ఇలాంటి సినిమాలు చాలా అరుదుగా వస్తూ వుంటాయని, అందరూ చూడాల్సిన సినిమా అని, ఇది ఒక సస్పెన్స్ థ్రిల్లర్ మూవీ అని చెపుతోంది ఎస్తర్. అయితే ఆ రెండు ఎలెమెంట్స్ కాకుండా, ఈ సినిమాలో భావోద్వేగాలకు పెద్దపీట వేశారని చెపుతోంది. ఈ సినిమాకి పనిచేసిన దర్శకుడు, నిర్మాత, ఎడిటర్ దగ్గర నుండి చాలామంది కొత్తవారు పనిచేశారని చెప్పింది. ఇలా ఒక కొత్త టీముతో పనిచెయ్యడం తనకి చాలా హ్యాపీగా వుంది అని చెపుతోంది. తాను ఇంతకు ముందు 'డెవిల్' అనే సినిమాలో ఒక చిన్న క్యారెక్టర్ పాత్ర వేశానని, అలాగే ఇంకా కొన్ని సినిమాల్లో కూడా చిన్న పాత్రలు చేశానని, కానీ ఈ సినిమాల్లో ప్రధాన పాత్రలో కనపడతాను అని చెపుతోంది. క్యారెక్టర్ పాత్రలో ఎస్తర్ చేసింది, అందుకని ఆమెకి ఇంకా కథానాయిక పాత్రలు రావు అని చాలామంది అనుకునేవాళ్లు.  ఈ సినిమా థీమ్ కొత్తది, ఇది నాకు మంచి పేరు తీసుకు వస్తుంది అని అనుకుంటున్నాను అని చెప్పింది ఎస్తర్. ఒక పక్క 'మాయ' ప్రచారాలు చేస్తూనే, ఇంకో పక్క కొత్త సినిమాల షూటింగ్ డే అండ్ నైట్ షూట్ చేస్తున్నాను. రెండు మూడు సినిమాలు ఒకేసారి చేస్తున్నాను, షూటింగ్ కూడా ఒక సినిమా పగలు చేస్తే, ఇంకో సినిమా రాత్రి చేస్తున్నాను. మధ్యలో ఎప్పుడైనా టైము దొరికితే 'మాయ' సినిమాకి ప్రచారాలు చేస్తున్నాను అని చెప్పింది ఎస్తర్.

